తెలుగు

# గళం

సామాన్యుల గుండె చప్పుడు

E69 NEWS

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | శనివారం 17.02.2024 | పేజీలు :4

# భద్రాచలంలో బంద్ సక్సెస్

**దేశంలో ఫ్యాసిస్ట్ తరహా పాలన సాగుతుంది**

**రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పతనం ఖాయం**

**విజయవంతమైన కార్మిక సార్వత్రిక సమ్మె-గ్రామీణ బంద్**

**బంద్ కు సహకరించిన వ్యాపార వర్గాలకు, సంస్థలకు అఖిలపక్ష పార్టీలకు ధన్యవాదాలు**

**గళం న్యూస్ భద్రాచలం**

కేంద్ర బిజెపి ప్రభుత్వంలో అందిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతాంగ ,ప్రజా వ్యతిరేక విధానాలు నిర్వహిస్తూ కార్మిక సంఘాలు రైతు సంఘాలు అఖిలపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు సార్వత్రిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ భద్రాచలం పట్టణంలో విజయవంతంగా ముగిసింది. తెల్లవారుజాము నుండి అఖిలపక్ష పార్టీ నాయకులు బస్టాండ్ వద్దకు చేరుకుని బస్సులు వెళ్లకుండా అడ్డుకున్నారు. పట్టణంలో వ్యాపార సంస్థలు, హెూటల్లు, పెట్రోల్ బంకులు, విద్యా సంస్థలు,చిరు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంధ్ పాటించి సహకరించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో జరిగిన సభలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఐ భద్రాచలం నియోజకవర్గం నాయకులు రావులపల్లి రవికుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎస్కె అజీమ్, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు కెచ్చెల కల్పన లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ శక్తులకు, సంస్థలకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటూ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను



కాలరాస్తూ 4 కోడ్ లు తీసుకువచ్చి కార్మిక హక్కులను నీరు కార్చే కుట్ర చేస్తుందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, విదేశాలలో మూలుగుతున్న నల్ల డబ్బు వెనక్కి తెచ్చి ప్రతి పేదవాని ఖాతాలో 12 లక్షల రూపాయలు వేస్తానని, రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేస్తానని హామీలు ఇచ్చిన నరేంద్ర మోడీ ఏ ఒక్క హామీలు నెరవేర్చలేదని విమర్శించారు.

గతంలో రైతాంగానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఢిల్లీ వచ్చిన రైతులపై కేంద్ర ప్రభుత్వం నీటి పిరంగులు ప్రయోగించడం, భాస్వవాయువులు, రబ్బరు బుల్లెట్ల కాల్పులు చేయడం, రోడ్లపై మేకులు కొట్టి తీవ్ర నిర్బంధం ప్రయోగించి దేశద్రోహులు లాగ రైతులను రాజధానికి రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేకత నుండి బయటపడేందుకు అయోధ్య రామ మందిరం అంశాన్ని ముందుకు తీసుకు వచ్చిందని అన్నారు. మతాన్ని రాజ్యంలో చొప్పిస్తూ భారత లౌకికస్ఫూర్తిని దెబ్బతీసిందని అన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఫెడరల్ స్ఫూర్తికి విగాతం కలిగిస్తోందని అన్నారు. కేంద్ర బిజెపి భారత రాజ్యాంగాన్ని హేళన చేస్తుందన్నారు. పౌర హక్కులు మృగ్యమైపోయాయని విమర్శించారు. నరేంద్ర మోడీ పాలనను ప్రశ్నించిన వారిపై దేశద్రోహం కేసులు పెట్టి జైలుకు పంపుతూ తీవ్ర నిర్బంధాలు ప్రయోగిస్తూ ఫాసిస్టు తరహా పాలన సాగిస్తున్నారని అన్నారు. ఆదాని అంబానీ మొదలగు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బిజెపికి నేడు జరిగిన భారత్ బంద్ కనువిప్పు కావాలని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పతనం ఖాయమని అన్నారు.

కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కే బ్రహ్మాచారి సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, ఈ సంతోష్ కుమార్, ఎన్. నాగరాజు, కాంగ్రెస్ నాయకులు సరేల్ల నరేష్, బుడగం శ్రీనివాస్, అడబాల వెంకటేశ్వర్లు, తంబళ్ల వెంకటేశ్వరరావు, సరెల్ల వెంకటేష్, వరుణ్, చింతిరాల సుధీర్, ఎడారి ప్రదీప్, సింధా, సిపిఐ నాయకులు ఎస్ కే బి నాయుడు, మా రెడ్డి శివాజీ, ఏపూరి వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, కొండబాబు భాస్కరరావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా నాయకులు శివకుమార్, ఐద్వా నాయకులు డి సీతాలక్ష్మి, ఎం లీలావతి, జీవనజ్యోతి, గిరిజన సంఘం నాయకులు కుంజా శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయకులు డి సతీష్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సంద్ర భూపేంద్ర, మాల మహానాడు జిల్లా కార్యదర్శి దాసరి శేఖర్, దళిత సంక్షేమ సంఘం నాయకులు ముద్దా పిచ్చయ్య, మైనారిటీ నాయకులు మునాఫ్, షఫీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సావిత్రి, ఇతర కార్మిక సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు...



## గవర్నర్ అవార్డు గ్రహీత, సేవ రత్న అవార్డు అందుకున్న మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ కొప్పుల మురళికి సన్మానం చేసినా బిసిఆర్ ట్రస్ట్

**గళం న్యూస్** బండారు చంద్రరావు బీసీ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మురళిని సన్మానించారు. భద్రాచలం డివిజన్లో అనేక మందికి రక్తదాన సహాయం చేసిన మురళి సేవలు మరువలేనివని, అదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలు చేసిన మురళిని సన్మానించటం జరిగిందనిబీసీఆర్ ట్రస్టు రాష్ట్ర బాధ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, బిసిఆర్ ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు చెప్పారు. మురళికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, గడ్డం స్వామి, బి వెంకట రెడ్డి, వై.వి.రామారావు, పి సంతోష్ కుమార్, ఎస్ భూపేష్, తదితరులు పాల్గొన్నారు

## గుండెపుడి గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభోత్సవం



**గళం న్యూస్ మరిపెడ:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో శుక్రవారం ఎంజిఎన్ఆం ఇజిఎస్ నిధులనుండి 15 లక్షల సీసీ రోడ్లు వడ్లకొండ మల్ల య్య ఇంటి నుంచి పోలేపొంగు రేణుక ఇంటి వరకు పోతరాజు బిక్షం ఇంటి నుంచి శ్రీరామ్ వెంకన్న ఇంటి వరకు పెద్దపులి లింగ య్య ఇంటి నుంచి చక్రు ఇంటి వరకు అంతర్గత సీసీ రోడ్లు ప్రార ంభించిన ఎంపీటీసీ పులుసు రంజిత చిరంజీవి పంచాయతీ కార్యదర్శి కోడుపు గంటి వెంకన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గడ్డం దామోదర్ రెడ్డి సూరబోయిన ఉప్పలయ్య గడ్డం వెంకటరెడ్డి రేఖ శ్రీనివాస్ వడ్లకొండ బాబు పెద్దపులి శ్రీనివాస్ కోట కళింగ రెడ్డి పులుసు మల్లేశం వడ్లకొండ వెంకన్న బింగి రమేష్ బోడపట్ల సతీష్ గౌడ్ గ్రామ యూత్ అధ్యక్షులు రేఖ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు నరేష్. కార్యదర్శి బింగి అశోక్ యాకేష్ నగేష్ రాజు యాకస్వామి యువకులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో ప్రపంచ డిమాండ్ ను తీర్చనున్న శ్రామిక శక్తి

హైదరాబాద్ : భారతదేశంలో శ్రామిక శక్తి రాబోయే రోజుల్లో ప్రపంచ డిమాండ్ ను తీరుస్తుందని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన వికాస్ భారత్ పిలుపుతో 2047 నాటికి మన దేశాన్ని స్కిల్ డెవలప్ మెంట్ లో మరింత వృద్ధి సాధించే దిశగా దూసుకెళ్తున్నాయి. అందులో భాగంగా.. 15 ప్రసిద్ధ సంస్థలు, పరిశ్రమ దిగ్గజాలు, ప్రముఖ విద్యాసంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి ఎంఎస్డీఈ, ఎన్ఎస్ డీసీ. దీని ద్వారా రాబోయే రోజుల్లో స్కిల్ డెవలప్ మెంట్ కోసం అమృత్ పీఠిని ఏర్పాటు చేస్తాయి. ఇందులో భాగంగా ఫ్లిప్ కార్ట్, టీమ్ లీజ్, ఇన్ఫోసిస్, ఐఐటీ గౌహతి అండ్ లాజిక్ నాట్స్, ట్రైమ్స్ ప్రో, బీసీజీ, గూగుల్, అప్ గ్రాడ్, అన్ స్టాప్, మైక్రోసాఫ్ట్, ఎం3ఎం ఫౌండేషన్, రిలయన్స్ ఫౌండేషన్, యస్ ఫౌండేషన్ యూపీఎస్, ట్రైమ్ లీజ్ ఎడ్ టెక్ లాంటి దిగ్గజాలతో భాగస్వామ్యాలు ప్రకటించబడ్డాయి.

ఈ అద్భుతమైన కార్యక్రమంలో కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర విద్య, అతుల్ కుమార్ తివారీ, కార్యదర్శి, ఎంఎస్ డీఈ, డా.నిర్మల్‌జీత్ సింగ్ కల్సి, చైర్‌పర్సన్, ఎన్ సీవీఈటీ, త్రిషల్జిత్ సేథి, డైరెక్టర్ జనరల్ (శిక్షణ), డీజీటీ ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ డీసీ సీఈఓ, ఎన్ఎస్ డీసీ ఇంటర్నేషనల్ ఎండీ వేద్ మణి తివారీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ%ా% భారతదేశ యువశక్తికి నైపుణ్యం, సాధికారత కోసం అనేక కార్యక్రమాలు, పరిశ్రమ భాగస్వామ్యాలను ప్రారంభించడం తమకు సంతోషంగా ఉందన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫ్లిప్‌కార్ట్, టీమ్‌లీజ్, అప్‌గ్రాడ్, రిలయన్స్ ఫౌండేషన్ వంటి మరిన్ని సంస్థలతో ఇవాళ ఏర్పడిన ఈ భాగస్వామ్యాలు స్కిల్ ఇండియా మిషన్‌ను మరింత ముందుకు నడిపిస్తాయన్నారు. అంతేకాకుండా ప్రపంచ అవకాశాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్న సమర్థవంతమైన, ఉత్పాదక, సమర్థవంతమైన వర్క్‌ఫోర్స్ ను నిర్మిస్తాయన్నారు.

## సెంబ్లీలో తనపైనే విశ్వాస తీర్మానం పెట్టిన కేజ్రీవాల్



సీఎం అరవింద్ కేజ్రీవాల్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీలో ఆయన నేడు తనపైనే విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం సభ శనివారానికి వాయిదా పడింది. కేజ్రీవాల్ ప్రవేశపెట్టిన తీర్మానంపై శనివారం సభా కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ తీర్మానంపై చర్చ జరగనుంది.

నేడు ఢిల్లీ అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి ఇతర రాష్ట్రాల్లో పార్టీలను విచ్ఛిన్నం చేయడం.. ప్రభుత్వాలను పడగొట్టడం చూస్తున్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసు సాకుతో ఆప్ నాయకులను అరెస్టు చేయాలని కేంద్రం భావిస్తోందని ఆరోపించారు. ఢిల్లీ ఎన్నికల్లో తాము ఎప్పటికీ గెలవలేమని బీజేపీ ప్రభుత్వానికి తెలుసు కాబట్టే.. ఆప్ ఎమ్మెల్యేలను కొనేందుకు ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్యానించారు. అందుకే ఆప్ ఎమ్మెల్యేలు ఎవరూ విడిపోలేదని.. వారందరూ చెక్కుచెదరలేదని ప్రజలకు చూపించేందుకు తాను అసెంబ్లీలో బలపరీక్షకు సిద్ధమైనట్లు కేజ్రీవాల్ వెల్లడించారు.. ఇది ఇలాఉంటే ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలు ఉన్నాయి. ఆప్‌కు 62, బీజేపీకి 8 స్థానాలు ఉన్నాయి.

## పొత్తులలో త్యాగం చేసిన నేతలకు గుర్తింపు, ప్రాధాన్యం ఇస్తా - చంద్ర బాబు

టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ నేతలతో ఈ సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. పొత్తులకు సహకరించే నేతలకు అధికారంలోకి రాగానే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. పొత్తులు ఉన్నందున.. టికెట్ రాలేదని ఎవరూ నిరుత్సాహపడవద్దని సూచించారు. పార్టీని నమ్ముకున్న వారికి కచ్చితంగా గుర్తింపు, ప్రాధాన్యం ఉంటాయని చంద్రబాబు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు.జగన్ తో విసిగిపోయిన వైసీపీ నేతలు టీడీపీలో చేరతాం అంటున్నారు%ా% కానీ, మంచివారు, పార్టీకి ఉపయోగపడతారనుకునే వాళ్లనే తీసుకుంటున్నామని వెల్లడించారు. టీడీపీ నేతలు అలాంటి వారి చేరికలను ప్రోత్సహించాలని, వారితో కలిసి పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. 'రా కదలిరా' సభలు ముగిశాక మరో ప్రజాచైతన్య యాత్రకు శ్రీకారం చుడుతున్నట్టు చెప్పారు. ఎన్నికలకు దాదాపు 50 రోజులే ఉన్నందున ప్రతి ఒక్కరూ సీరియస్ గా పనిచేయాలని స్పష్టం చేశారు. బీసీ సాధికార సభలకు మంచి స్పందన వచ్చిందని, ప్రతి నియోజకవర్గంలో బీసీ సాధికార సభలు నిర్వహించాలని అన్నారు. జగన్ మోసం చేశారనే భావన ప్రతి ఒక్క బీసీ వ్యక్తిలో ఉందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. బీసీల అభ్యున్నతి కోసమే ఏర్పడిన పార్టీ టీడీపీ%ా% పార్టీలో బీసీలకు ఎప్పుడూ ప్రాధాన్యం ఉంటుంది అని పేర్కొన్నారు.

# ఆశతో అందలమెక్కిస్తే..

### అవమానమే ఆహ్వానం పలికే.....

### అభ్యర్థుల ఆశలను ఆగం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం...

### నిరాశ,నిస్పృహాలతో రాష్ట్ర గురుకుల నిరుద్యోగ యువత...




**తల్లాడ ఫిబ్రవరి 16, గళం న్యూస్....**

ప్రభుత్వం మారిన.. పాలకుల తీరు మారలే.కొత్త ప్రభుత్వం వస్తే కొలువులు వస్తాయని గంపెడాశతో నిరుద్యోగులు నిజాయితీగా నిండు మనసుతో ఆశీర్వదించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కడితే. నిరుద్యోగులను నిరాశకు గురిచేసి,వారికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అవమానంతోనే ఆహ్వానం పలికిందని వారి ఆశలపై నీళ్లు చల్లి,నిసిగ్గుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని నిరుద్యోగ యువత నిరాశ నిస్పృహాలతో ఉన్నారని, రాష్ట్రవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనలే దీనికి నిదర్శనమని ప్రజలు చర్చించుకుంటున్నారు..

పరిపాలనలో పట్టుత్వం కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం నియామక నిబంధనలను తుంగలో తొక్కిందని దానికి వారు అనుసరిస్తున్న ఈ నియంత నియామకాల పోకడ విధానమేనని మొన్న జరిగిన గురుకుల పాఠశాలల నియామకాలలోనే తేటతెల్లమైందని బోధనేతరకు సంబంధించిన నియామకాలు మాత్రం డిసైన్డింగ్ ఆర్డర్లో చేపట్టారు, కానీ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి వారిని ప్రయోజకులుగా నిర్మించే టీచింగ్ సంబంధిత బోధన సిబ్బంది నియామకలలో మాత్రం ఎందుకింత పక్షపాత వైఖరిని ప్రభుత్వం ఆలంబిస్తుందని నిరుద్యోగ యువకులు సర్వత్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మేము రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చేసిన అపకారమేమిటని వారు మీడియా ప్రతినిధుల ముందు వాపోతున్నారు,లైబ్రరీ పోస్టులను మాత్రం క్రమానుసారం డిసైన్డింగ్ ఆర్డర్లో నియామకాలు చేపట్టారు,అదేవిధంగా తక్షణమే ప్రభుత్వం బోధన సిబ్బంది నియామకాలను కూడా డిసైండింగ్ ఆర్డర్లో నే నియామకాలు చేపట్టాలని వారు ప్రభుత్వానికి తమ గోడు విన్నవించుకుంటున్నారు మాకు వయసు లేక,చదివే స్తోమత లేక,కుటుంబాలను పిల్లలను వదిలి ఇన్ని సంవత్సరాలు ఇన్స్టిట్యూట్లో తిని తినక చదువుకొని ఇప్పుడు ఈ ప్రభుత్వ నిర్ణయాల వలన మాకు న్యాయం జరగకపోవడం చేత మేము ఏ ముఖం పెట్టుకొని మా పిల్లలను,తల్లిదండ్రులను చూడాలని ఇక మాకు చావే శరణ్యమని రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని కాబట్టి ప్రభుత్వం చొరవ తీసుకొని అభ్యర్థులకు న్యాయం జరిగేలా చూడాలని మేము మాటిచ్చి మిమ్ము గెలిపించుకొన్నామని.మీరు కూడా మాకు మాటిచ్చారు పారదర్శకతతో ప్రభుత్వాన్ని నడుపుతామని ప్రతి ఒక్కరి ఆవేదనను రూపుమాపేందుకే ఈ నూతన ప్రభుత్వం పనిచేస్తుందని రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసి మా జీవితాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు కోరారు. అంతే కాకుండా ఉపాధ్యాయులను లెక్క లేకుండా,చిన్న చూపుతో చూస్తున్న విధానాన్ని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాలు, మేధావులు,సామాజిక సంఘాలు ఆలోచించి సంఘటితంగా సంఘీభావం తెలియజేయాలని ఈ సందర్భంగా వారు కోరారు...

## ఈ నెలలో జరగబోయే ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి ఎటువంటి అసౌకర్యం, లోటుపాట్లు చూసుకోవాలి

### పాలకవర్గ సమావేశం పనులను సమర్థవంతంగా సంబంధిత యూనిట్ అధికారులు నిర్వహించి మీ యొక్క కార్యాలయం ప్రగతి నివేదికలను సిద్ధంగా ఉంచుకొని పాలకవర్గ సమావేశం విజయవంతంగా జరిగేటట్లు కృషి చేయాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్



**గళం న్యూస్ భద్రాచలం**

ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలలో పనిచేయుచున్న యూనిట్ అధికారులతో ఈ నెలలో జరగబోయే ఐటీడీఏ పాలకవర్గ సమావేశానికి తీసుకోవలసిన చర్యలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ కార్యాలయంలో జరగబోయే పాలకవర్గ సమావేశానికి గౌరవ తెలంగాణ రాష్ట్ర మంత్రులతో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు , జడ్పీ సీఈఓ లు, ఎమ్మెల్సీలు,శాసనసభ్యులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు ఇతర రాజకీయ ప్రజాప్రతినిధులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్, ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మొదలుకొని వివిధ శాఖల జిల్లా అధికారులు వారికి సంబంధించిన ప్రగతిని గౌరవ మంత్రివర్యుల సమక్షంలో ఐటీడీఏ అభివృద్ధి సంక్షేమ పథకాలు, గిరిజనులకు ఏ విధముగా అమలు చేస్తున్నవి, తదితర అంశాల గురించి చర్చించడం జరుగుతున్నందున, సంబంధిత యూనిట్ అధికారులు మీ శాఖకు సంబంధించిన ప్రగతిని గిరిజనులకు చేరవేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన అంశాలను, నివేదికల రూపంలో తయారు చేసుకొని ఉంచుకోవాలని, అలాగే బడ్జెట్ కు సంబంధించిన ప్రపోజల్ వెంటనే పై అధికారులకు నివేదించి బడ్జెట్ను తెప్పించుకోవాలని, ఐ టి డి ఏ కార్యాలయంతో పాటు పాలకవర్గ సమావేశం జరిగే గిరిజన భవనం, పరిసరాలు మరియు కార్యాలయం గదులు సమావేశం హాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. గత పాలకవర్గ సమావేశంలో గౌరవ మంత్రివర్యులు, శాసనసభ్యులు ఏ ఏ శాఖలకు సంబంధించిన అంశాలు, సమస్యల గురించి తెలియజేశారో వాటిని పరిష్కరించి నివేదికలు పంపించిన జాబితాలు సంబంధిత యూనిట్ అధికారులు వారికి తెలియజేయడానికి దగ్గర ఉంచుకోవాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ఐటీడీఏకు చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని, అటువంటి చెడ్డ పేరు రాకుండా ప్రతి యూనిట్ అధికారి బాధ్యతగా తమ విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ ఓ సురేష్ బాబు ,డి ఎం జి సి సి విజయ్ కుమార్, ఏవో భీమ్ ,డిటి ఆర్ ఓ ఎఫ్ఆర్ శ్రీనివాస్, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, ఏసీఎంవో రమణయ్య, జేడీఎం హరికృష్ణ, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌కు ఎవరూ సరదాగా రారు..

హైదరాబాద్: ప్రజల పట్ల పోలీసుల తీరు మారాల్సిన అవసరం ఉందని తెలంగాణ హైకోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు ఉన్నది ప్రజల కోసం.. వారిని భయాందోళనలకు గురిచేయడానికి కాదని సీజే ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. పోలీసుల ప్రవర్తన మార్చుకునేలా, వారి విధులను గుర్తుచేసేలా అవగాహన తరగతులు నిర్వహించాలని డీజీపీకి చెప్పాలని అదనపు ఏజీకి సూచించింది. పోలీసు స్టేషన్‌కు పౌరులు సరదాగా రారని, న్యాయవాదులు, డాక్టర్లతో పాటు పోలీసుల వద్దకు ఎవరూ వెళ్లాలని కోరుకోరని ధర్మాసనం వ్యా?ౖనించింది.ఎఫ్ఐఆర్ నమోదు చేయించడం ప్రజలకు కష్టంగా మారిందని, ఇకపై కేసు నమోదు చేయలేదంటూ ఎవరూ కోర్టుకు రాకుండా డీజీపీ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. తనపట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిపై ఫిర్యాదు చేసినా.. కరీంనగర్ రెండో పట్టణ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ ఓ మహిళ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం విచారణ చేపట్టింది. కోర్టు ఆదేశంతో ఎస్‌హెచ్‌వో ఓదెల వేంకటేశ్ వ్యక్తిగతంగా హాజరయ్యారు. ప్రభుత్వం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్ వాదనలు వినిపిస్తూ.. 14న ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యాన్ని ప్రభుత్వ న్యాయవాది సమర్థించినందుకు వారి తరపున ఏఏజీ క్షమాపణ కోరారు. దీంతో ఎస్‌హెచ్‌వోను వదిలిపెట్టలేమని ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై వివరణ ఇచ్చుకోవాల్సిందేనని హైకోర్టు స్పష్టం చేసింది. "ఉద్యోగం నుంచి తొలగించినందుకు మహిళ ఫిర్యాదు చేయడానికి వచ్చారని చెబుతున్నారు. ఒకవేళ అది తప్పుడు ఫిర్యాదు అయినా తీవ్రమైన ఆరోపణలున్నప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిందే" అని తెలిపింది. దర్యాప్తులో అసలు విషయాలు తెలుస్తాయని పేర్కొంది. ఎఫ్ఐఆర్ నమోదు చేసినందున పిటిషన్‌పై అభ్యర్థనలను మూసి వేస్తున్నామని, ఎస్‌హెచ్‌వో వివరణ నిమిత్తం విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేస్తున్నామని తెలిపింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడానికి కారణాలేమిటో వివరణ ఇస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.

# వరంగల్ ఎంపీ కోసం నేతల హడావిడి

వరంగల్, : పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలో హడావుడి మొదలైంది. ఆశావాహులు తెగ ఆరాటపడుతున్నారు. కానీ ఆ పార్లమెంట్ స్థానం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అక్కడ ఇప్పటికే ఆశావాహులు టిక్కెట్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తుంటే, ప్రధాన రాజకీయ పార్టీలన్నీ గెలుపు వ్యూహాల్లో నిమగ్నమయ్యాయి.. ఇంతకీ ఆ స్థానం ఏది..? ఆ స్థానంపై ఎందుకంత ఫోకస్ పెరిగింది..? టిక్కెట్ కోసం ఆరాటపడుతున్న ఆ నేతలు ఎవరు..? అన్నదీ ఆసక్తి రేపుతోంది.పోరాటాల పురిటిగడ్డ వరంగల్ పార్లమెంట్ స్థానం ఇప్పుడు హాట్ ఫేవరెట్‌గా మారింది. ఎస్సీ రిజర్వ్ కేటాయించిన ఈ స్థానం నుండి పోటీ కోసం పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. ఇప్పటికే అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకుని ఒక్క ఛాన్స్ అని వేడుకుంటున్నారు అశావాహులు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతల్లో విపరీతమైన పోటీ నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్‌కు ఈసారి విశ్రాంతి తప్పదనే ప్రచారం జోరు అందుకుంది. ఆయన స్థానంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను బరిలోకి దింపుతారని ప్రచారం జరుగుతుంది. లేదంటే స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఆయన కాదంటే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను బరిలోకి దింపే అవకాశాలు ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీలో హాట్ హాట్ చర్చ జరుగుతుంది..ఇక అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు వరంగల్ పార్లమెంట్ స్థానం ఆసక్తికర చర్చగా మారింది. ఈ నియోజవర్గ ఇంచార్జ్‌గా కొండా సురేఖను పార్టీ అధిష్టానం నిర్ణయించి పావులు కదుపుతోంది. ఈ స్థానం నుండి పోటీకోసం మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య విపరీతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఇదే పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలైన దొమ్మటి సాంబయ్య కూడా ఇదే స్థానంపై ఆశలు పెట్టుకున్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండని పార్టీ అధిష్టానాన్ని వేడుకుంటున్నారు.. ఇంకొక వైపు రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు ఉన్న అద్దంకి దయాకర్ కూడా ఇదే స్థానం నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతుంది. మరొక



వైద్యుడు, ఒక సీనియర్ దళిత జర్నలిస్టు కూడా ఈ స్థానం నుండి పోటీకోసం కాంగ్రెస్ పార్టీ టికెట్ అభ్యర్థిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది.ఇదిలావుంటే పొత్తులో బాగంగా కమ్యునిస్టు నేతలు కూడా ఈ స్థానం డిమాండ్ చేసే అవకాశం ఉంది. అయితే వరంగల్ పార్లమెంట్ స్థానంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అందులో ఆరు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలుపొందారు? కేవలం ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ మాత్రమే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఈ స్థానం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన నేపథ్యంలో ఇక్కడి నుండి బలమైన నేతను బరిలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం యోచిస్తున్నట్లుగా సమాచారం? ఆ బలమైన దళిత నేత ఎవరూ..? ఎవరికి టిక్కెట్టు దక్కుతుంది అనేదీ ఆసక్తికరంగా మారింది.ఇక భారతీయ జనతా పార్టీ నుండి మంద కృష్ణ మాదిగను బరిలోకి దింపుతారని ప్రచారం జరుగుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాతో సత్సంబంధాలు ఉన్న మందకృష్ణను వరంగల్ పార్లమెంటు స్థానం నుండి బరిలోకి దింపితే మాదిగలంతా గంప గుత్తగా బీజేపీ వైపు ఉంటారని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అన్ని ప్రధాన రాజకీయ పార్టీల్లో ఆశావాహులు ఆరాటపడుతున్నారు. కానీ ధన బలం, ప్రజాబలం కలిగిన నేతలను బరిలోకి దింపేందుకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీల్లో మేధోమథనం జరుగుతున్నట్లు సమాచారం

# నిరుద్యోగులను నిండా ముంచిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం

## స్థానికులకే ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలని కాంగ్రెస్ శ్రేణుల డిమాండ్

కమాన్ పూర్:పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లో సింగిరెడ్డి పల్లి,చందన పూర్,మంగల్పల్లి,పెద్ధం పెట్, ముస్త్యాల,సుందిల్ల సింగరేణి ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువత ఈరోజు తెలంగాణ ఐ టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రామగిరి మండల కన్వీనర్ పెర మహేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రైవేట్ ఒబి కంపనీలైన అర్ వి అర్,పి సి పటేల్ కంపెనీ యాజమాన్యాలను కలిసి స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు కల్పించాలని ప్రభావిత గ్రామాల నిరుద్యగ యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అలాగే భూములు కోల్పోయి ఉపాధి కోల్పోతున్న ప్రభావిత గ్రామ నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తన మన అనుకున్న వాళ్ళకే ఉద్యోగాలు కల్పించారు మరియు ఒక కంపెనీలో ఉద్యోగం కావాలి అంటె 50 నుండి లక్ష వరకు వసూలు చేశారు.అధికారం ఉంది అని వాళ్ళు అడింది ఆట పాడింది పాటగా మారి ప్రభావిత గ్రామ నిరుద్యోగులను నిండా ముంచారు.బి ఆర్ ఎస్ కండువా కప్పుకుంటేనే ఉద్యోగం అంటూ గ్రామాల ప్రజా ప్రతినిదులు బెదిరింపులకు పాల్పడుతూ నియంత పాలన కొనసాగించారు.కనీసం ఇప్పటికైనా గడిల పాలన పోయి ప్రజల పాలన అందించే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చింది ఇకనుండి అయిన పార్టీలకు అతీతంగా ప్రభావిత గ్రామ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ రామగిరి



మండల కన్వీనర్ పేరాల మహేశ్వర్ రావు సుందిల్ల ఎం పి టి సి జనగామ హేమలత బుచ్చిబాబు, ముస్త్యాల సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు ఈగ ప్రశాంత్, సుందిల్ల మాజీ సర్పంచ్ మర్కా స్వామి,సింగిరెడ్డి పల్లి మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలు, ముస్త్యాల మాజీ సర్పంచ్ రాజేశ్వరరావు,ఎన్ ఎస్ యు ఐ నాయకుడు ముస్త్యాల గ్రామ అధ్యక్షుడు కృష్ణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనగామ రామస్వామి. ముస్కుల నరేందర్ రెడ్డి,వేముల సతీష్,హరీష్ రెడ్డి, మరియు కాంగ్రెస్ నాయకులు నిరుద్యోగ యువకులు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నం పెట్టక వదిలేశారు



కరీంనగర్, : అమ్మ.. ఈ సృష్టిలో గొప్ప పదం. తన బిడ్డల ఎదుగుదల కోసం అహర్నిశలు శ్రమించి , నిరంతరం వారి బాగు కోసమే ప్రతీ తల్లి పరితపిస్తుంది. అలాంటి మాతృమూర్తులను కొందరు ప్రబుద్ధులు వృద్ధాప్య దశలో నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. నవ మాసాలు మోసి పురిటి నొప్పులను భరించి తమకు జన్మనిచ్చిన తల్లినే పోషించలేమంటూ అనాథలా వీధుల పాలు చేస్తున్నారు. దీంతో వృద్ధాప్య దశలో మనవలు, మనవరాళ్లు, కుటుంబంతో సంతోషంగా గడపాల్సిన ఎందరో మాతృమూర్తులు బుక్కెడు బువ్వ కోసం ఆర్తిగా ఎదురు చూసే పరిస్థితి నేడు సమాజంలో కనిపిస్తోంది. తాజాగా, కరీంనగర్ జిల్లాలో ఓ 80 ఏళ్ల వృద్ధురాలిని కుమా రుడు పట్టించుకోకుండా నడిరోడ్డుపై అలానే వదిలేశాడు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడిపల్ గ్రామానికి చెందిన బొల్లం ఎల్లమ్మకు నలుగురు సంతానం. ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎల్లమ్మ భర్త వీరమల్లు అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. పెద్ద కొడుకు, చిన్న కుమార్తె కూడా అనారోగ్యంతో ఇటీవలే మరణించారు. ప్రస్తుతం ఆమెకు చిన్న కుమారుడు బొల్లం సాంబయ్య, పెద్ద కూతురు ఉన్నారు. కాగా, వృద్ధురాలు ఎల్లమ్మ గ్రామంలోని చిన్న కుమారుడు వద్ద కొంత కాలం, పెద్ద కుమారుడి కుటుంబం కొంత కాలం చూసుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఎల్లమ్మ పెద్ద కుమారుడు రాజయ్య కుటుంబ సభ్యులు మహారాష్ట్రలో నివాసం ఉంటున్నారు. వారి వంతు ప్రకారం ఆమెను చూసుకున్నారు. తమ వంతు ముగిసిన అనంతరం మహారాష్ట్రలో ఉండే పెద్ద కోడలు వృద్ధురాలిని తీసుకొచ్చి చిన్న కుమారుడి ఇంటి వద్ద వదిలేశారు. ఆమెకు తన మరిదితో మాటలు లేకపోవడంతో స్థానికంగా ఉండే పెద్ద మనుషులకు చెప్పేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే, వృద్ధురాలిని చిన్న కుమారుడి కుటుంబ సభ్యులు ఇంట్లోకి తీసుకెళ్లకుండా ఆటోలో పాత ఇంటి సమీపంలో రోడ్డు పక్కన దించేసి వెళ్లిపోయారు. రోడ్డు పక్కన ఉన్న వృద్ధురాలి పరిస్థితి చూసి చలించిపోయిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని, పూర్తి విషయం తెలుసుకుని చిన్న కుమారుడు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అయినా, వారు వృద్ధురాలిని ఇంట్లోకి తీసుకెళ్లేందుకు నిరాకరించారు. దీంతో స్థానికులే ఆమెను శిథిలావస్థలో ఉన్న పెద్ద కుమారుడి ఇంట్లో ఉంచారు. రాత్రంతా చీకట్లో ఆమె బిక్కుబిక్కు మంటూ కాలం గడిపినట్లు చెప్పారు. అయితే, రాత్రి చిన్న కుమారుడు తల్లికి భోజనం తెచ్చాడని, ఆ శిథిల ఇంట్లోనే ఉంచి భోజనం పెడతానని అతను చెప్పినట్లు స్థానికులు పేర్కొన్నారు. 80 ఏళ్ల వృద్ధురాలికి ఈ పరిస్థితి రావడం బాధాకరమని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. మరోవైపు, ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లగా, ఉమెన్ వెల్ఫేర్ కమిటీ అధికారులను గ్రామానికి పంపి విచారణకు ఆదేశించారు. అయితే, ప్రస్తుతం వృద్ధురాలిని ఎవరు చూసుకుంటారనేది ప్రశ్నార్థకంగా మారింది.

# మేడారంకు పోటెత్తిన భక్తజనం..

వరంగల్ : 2024 మేడారం మహాజాతరకు భక్తజనం మాత్రం ముందే లక్షలాదిగా మేడారంకు తరలి వస్తున్నారు. మూడు రోజులు వరుసగా సెలవుదినాలు రావడంతో లక్షల సంఖ్యలో భక్తులు మేడారంకు క్యూ కట్టారు. సమ్మక్క-సారక్క దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న ఆదివారం ఒక్కరోజే సుమారు రెండు లక్షల మంది భక్తులు మేడారం సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారు. ఏపీ, తెలంగాణ, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివచ్చి సమ్మక్క-సారక్క దేవతలు దర్శించుకుంటున్నారు. సమ్మక్క-సారక్క దేవతలకు ప్రీతికరమైన నిలువెత్తు బెల్లం మొక్కులు సమర్పిస్తున్నారు.రోజుకు లక్షకు పైగానే భక్తులు సమ్మక్క సారక్క దేవతలు దర్శించుకోవడం చర్చగా మారింది. జాతరకి ఇంకా రెండు నెలల సమయం ఉన్నప్పటికీ భక్తులు ఇంత పెద్ద సంఖ్యలో ముందే ఎందుకు తరలివస్తున్నారని చర్చ జరుగుతుంది. అయితే జాతర సమయం వరకు మళ్లీ కరోనా కేసులు పెరిగిపోతే రావడం ఇబ్బందికరంగా ఉంటుందని అందుకే ముందస్తుగా వచ్చి సమ్మక్క సారక్క దేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నామని కొందరు స్థానికులు అంటున్నారు.మరికొందరు స్థానికులు మాత్రం జాతర సమయంలో లక్షలాది మంది భక్తులతో కిక్కిరిసిపోయి ఉంటుంది. జాతర సమయంలో తోపులాటలు ఎక్కువగా



జరిగే అవకాశం ఉంటుంది.

కాబట్టి కుటుంబ సమేతంగా ఆ సమయంలో దర్శనం చేసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందని అందుకే ముందే వచ్చి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకుంటున్నామని అంటున్నారు. సమ్మక్క సారక్క దేవతలకు ప్రీతికరమైన బెల్లం మొక్కులు సమర్పించడంతో పాటు కోళ్లు, మేకలను మొక్కులు చెల్లించుకుంటున్నారు

# రోడ్డు విస్తరణలో సగానికి కోల్పోయిన మార్చురీ గది

కొమరం భీమ్: బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మార్చురీ గది నిర్వహణ కొరవడడంతో అధ్వానంగా తయారైంది. సరైన వసతి, సౌకర్యాలు లేక మృతదేహాలను భద్రపర్చలేని దుస్థితి. పోస్టుమార్టం నిర్వహణకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కనీస సదుపాయాలు లేక మార్చురీ సమస్యలకు నిలయంగా మారింది. దశాబ్దాలుగా తీవ్ర నిరాదరణకు గురవుతోంది. సదుపాయాల కల్పనలో అంతులేని నిర్లక్ష్యం జరుగుతున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ రహదారి విస్తరణ మార్చురీ గదికి శాపమైంది. హైదరాబాద్-చంద్రపూర్ జాతీయ రహదారి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ముందు నుంచి వెళ్తోంది. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మార్చురీ గది సగం వరకు కోల్పోవాల్సి వచ్చింది. ప్రహరీని పూర్తిస్థాయిలో పడగొట్టారు. ఈ పరిణామాల క్రమంలో గది అనివార్యంగా రోడ్డెక్కింది. జాతీయరహదారికి అనుబంధంగా ఏర్పాటు చేసిన సర్వీసు రోడ్డు భూభాగంలోకి వచ్చేసింది. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడంతో ఆరుబయటే మృతదేహాలకు పోస్టుమార్టం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధమని తెలిసినా పట్టింపులేని ధోరణి ప్రదర్శిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏరియా ఆస్పత్రికి దశాబ్దాల క్రితం నిర్మించిన ప్రహరీ క్రమంగా కూల్చివేతకు గురై ఆనవాళ్లు లేకుండా పోతోంది. ప్రస్తుతం ఆస్పత్రి ముందు భాగంలో ఉన్న ప్రహరీ జాతీయ రహదారి విస్తరణలో కూల్చివేతకు గురైంది. పాత భవనం పక్కనున్న ప్రహరీని రాకపోకలు సాగించడానికి వీలుగా కొందరు పడగొట్టారు. దీంతో ఆస్పత్రి ఆవరణలో మూగజీవులు సంచరిస్తున్నాయి. ప్రహరీని పునర్నిర్మించాల్సి ఉండగా పట్టింపులేని ధోరణి ప్రదర్శిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి విస్తరణలో మార్చురీ గది సగం వరకు కోల్పోవాల్సి వచ్చింది. దీంతో పోస్టుమార్టం చేయడానికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. కొత్త గది నిర్మాణానికి, మార్చురీలో మౌలిక సౌకర్యాల కల్పన కోసం, కూల్చివేతకు గురైన ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర వైద్య విధాన పరిషత్



కమిషనర్‌కు నాలుగు నెలల క్రితం ప్రతిపాదనలు పంపాం. ఇంత వరకు నిధులు మంజూరు కాలేదు. ఎమ్మెల్యే వినోద్ దృష్టికి కూడా తీసుకెళ్లాం.- డాక్టర్ జీ.రవి, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్, బెల్లంపల్లి పోస్టుమార్టం గదిలో మృతదేహాలను భద్రపర్చడానికి కనీసం నాలుగైదు బాడీఫ్రీజర్లు అందుబాటులో ఉంచాల్సి ఉండగా బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. నెలకు గరిష్టంగా 20 వరకు మృతదేహాలు బెల్లంపల్లి మార్చురీకి వస్తుంటాయి. రైలు, రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలను కొన్నిరోజుల పాటు మార్చురీలో భద్రపర్చాల్సి ఉంటుంది. ఒక్కోసారి రెండు, మూడు వరకు గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలు వస్తుంటాయి. వీటిని భద్రపర్చడానికి బాడీఫ్రీజర్లు అవసరం. అవి లేకపోవడంతో మృతదేహాలు కుళ్లిపోయి దుర్వాసన వేసిన ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పాలకులు అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మార్చురీలో ఏసీ, ఇతర సౌకర్యాలు కల్పించడంలో బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా మృతదేహాల నుంచి వెలికి తీసిన ఆర్గాన్స్‌ను భద్రపర్చడానికి పోస్టుమార్టం గదికి అనుబంధంగా ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాల్సి ఉండగా ఆఊసే లేకుండా పోయింది.

# ఆర్టీసీ కార్గోలో ఫోన్లు మాయం

మహబూబ్ నగర్,: ఆర్టీసీ కార్గో పార్సిల్ లో పంపిన ఫోన్లు మాయం మహబూబ్ నగర్ జిల్లాలో కలకలం సృష్టిస్తోంది. గడచిన కొన్ని నెలలుగా ఫోన్లు పంపేందుకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మొబైల్ ఫోన్ డీలర్స్ అసోషియేషన్ ఆర్టీసి కార్గో సర్వీసును ఉపయోగించుకుంటున్నారు. ఉమ్మడి పాలమూరు వ్యాప్తంగా ఇక్కడి నుంచే వివిధ గ్రామాలకు, పట్టణాలకు సెల్ ఫోన్ల సేల్స్ నిర్వహిస్తున్నారు. అయితే మిగిలిన కొరియర్ సర్వీస్ లతో పోల్చితే ఆర్టీసి కనెక్టివిటీ బాగుంటుందని భావించారు. ఏ గ్రామం, పట్టణానికైన సులువుగా, వేగంగా ఫోన్లు పంపించవచ్చని గడచిన కొన్ని నెలలుగా ఆర్టీసి కార్గో సర్వీస్ మీద ఆధారపడ్డారు. అవసరం మేరకు వివిధ గ్రామాల్లోని మొబైల్ ఫోన్ల షాప్ లకు ఆర్డర్ మేరకు సరఫరా చేస్తున్నారు.అయితే ఎనిమిది నెలల క్రితమే మొబైల్ ఫోన్ల పార్సిల్ ఒకటి గమ్యానికి చేరలేదు. కొద్ది రోజులు వేచిచూసి ఆర్టీసి కార్గో సర్వీస్ నిర్వాహకులను ఆశ్రయించారు. వారి నుంచి నిర్లక్ష్యపు సమాధానం వచ్చిందని డీలర్లు తెలిపారు. దీంతో ఆర్టీసి పై అధికారులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై విచారణ చేసి పార్శిల్ అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎలాంటి స్పందన లేకపోవడంతో పోలీసులను సైతం ఆశ్రయించారు. పోలీస్ స్టేషన్లో అధికారుల హామీతో వెనక్కి తగ్గారు. కానీ ఇప్పటివరకు ఆ పార్శిల్ అడ్రస్ లేదని వాపోతున్నారు. అప్పటి నుంచి తరచూ పార్శిల్ లు గమ్యానికి చేరడం లేదని మహబూబ్ నగర్ మొబైల్ ఫోన్ డీలర్స్ అసోషియేషన్ ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అధీనంలో




ఆర్టీసి కార్గో సర్వీస్ ను ఆశ్రయిస్తే ఇలాంటి పరిణామాలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ఇటీవలే మూడు, నాలుగు పార్శిల్ లు గమ్యం చేరలేదని ఎక్కడున్నాయో ఎవరు చెప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నరు. ఆర్టీసి పై అధికారులను ఆశ్రయిస్తే చర్యలు తీసుకుంటామని చెబుతున్న ముందడుగు పడడం లేదని చెబుతున్నారు. దీంతో మళ్లీ పోలీసులను ఆశ్రయించినట్లు వెల్లడించారు.తాము పంపుతున్న ఫోన్ల పార్శిల్ ల పై మొబైల్ పరికరాలు అని పేర్కొంటున్నారని? వాటి వల్ల తాము నష్టపోతున్నామని మొబైల్ ఫోన్ డీలర్స్ అసోషియేషన్ ప్రతినిధులు చెబుతున్నారు. ఫోన్ల విలువ వేల రూపాయిలు ఉంటే కార్గో సర్వీస్ పార్శిల్ పై వందల రూపాయల విలువ ఉంటుందని పేర్కొంటున్నారు. తాజాగా పంపిన పార్శిల్ లు మిస్ అయ్యాయని చెబితే పార్శిల్ విలువ ఆధారంగా డబ్బులు చెల్లిస్తామని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

# ఘరానా ముఠా గుట్టురట్టు




ఇచ్చోడ: తెల్లకాగితాలతో కరెన్సీ నోట్లు తయారు చేస్తామని నమ్మించి మోసం చేసిన ముఠాను పట్టుకున్నట్లు ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ తెలిపారు. ఇచ్చోడలోని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించాడు. మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాకు చెందిన కొంత మంది కొన్ని రోజులుగా ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో స్థావరాలను ఏర్పాటు చేసుకొని చీరలను విక్రయిస్తున్నారు. ఈ నెల 19న సిరికొండ మండలంలోని రాజంపేట్‌లో పరిమల్‌గౌండ్, కువర్‌దేవిగౌండ్‌లు ఇద్దరు మోటార్ బైక్‌పై రాజంపేట్‌లో చీరలను విక్రయించడానికి వెళ్లారు. స్థానికుడైన పెందుర్ జంగుతో మాటలు కలిపారు. తనకు సంతానం లేదని జంగు వారితో తెలిపాడు. అయితే సంతానం కావాలంటే ముందుగా ఇంట్లో లక్ష్మి ఉండాలని, తెల్లకాగితాలతో కరెన్సీ నోట్లు తయారు చేసి ఇస్తామని చెప్పారు. తమ వద్ద అదృష్టశక్తి ఉందని, జంగును మరింత నమ్మంచడానికి తమ వెంట తెచ్చుకున్న ప్లాస్టిక్ బకిట్లో నీళ్లు పోసి అందులో కెమికల్ పోశారు. ముందుస్తుగానే బకిట్లో రెండు వందల నోట్లు రెండు పెట్టి రెండు తెల్లకా గితాలను అందులో వేసి కొద్ది సేపటికి తెల్లకాగితలను వారికున్న నైపుణ్యంతో మాయం చేసి ముందుగా బకిట్లో పెట్టిన రెండు వందల నోట్లను తీసి చూపించారు. లక్షకు కోటి రూపాయలు చేసి ఇస్తామని నమ్మించారు. 21వ తేదీన రూ.3లక్షలు తీసుకుని తన భార్యతో కలిసి రాజంపేట్ నుంచి ఇచ్చోడ బైపాస్ రోడ్డులో వారిని కలిశాడు. అప్పుడే కారులో వచ్చిన గురువు వద్దకు జంగును తీసుకెళ్లి కలిపారు. ఇంత పెద్ద నగదును తయారు చేయడానికి కావాల్సిన కెమికల్ అందుబాటులో లేదని, గంటలో వాటిని తయారు చేసి తీసుకొస్తానని జంగు వద్ద ఉన్న రూ.3లక్షలు తీసుకొని వెళ్లిపోయారు. సాయంత్రం వరకు వారు రాకపోవడంతో జంగు అక్కడి నుంచి రాజంపేట్‌కు వెళ్లిపోయాడు. మోసపోయినట్లు గ్రహించిన జంగు ఈ నెల 22న సిరికొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

# విద్యుత్ వైరు తొలగింపుపై వివాదం..



ఖానాపూర్: పట్టణంలోని 5వ వార్డు పరిధిలోని ఇంద్రనగర్ కాలనీలో బోరుకు ఉన్న విద్యుత్ వైరు తొలగింపుపై సోమవారం వివాదం నెలకొంది. దీంతో కాలనీకి చెందిన ఇరువురు అక్కడికి చేరుకుని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. కాలనీలోని పలువురి ఇళ్లకు బోరు ద్వారా నీటి సరఫరా సదుపాయాన్ని ఏర్పాటు చేస్తే రాత్రుళ్లు కొంతమంది బోరును నడిపిస్తుడడంతో గతంలో పలుమార్లు బోరు కాలిపోయిందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పరిమి సురేశ్ తెలిపారు. బోరు నడుస్తున్న ప్రతీసారి తాము బోరును ఎన్నిసార్లు ఆఫ్ చేసిన వారు తీరుమార్చుకోవడం లేదని పేర్కొన్నారు. దీంతో తాను విద్యుత్ సరఫరా నిలిపివేసేందుకు వైరును తొలగిస్తే విద్యుత్ షాక్ పెట్టానని, తనపై దుష్ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. బోరు కాలిపోయిన సమయాల్లో మున్సిపాలిటీ నుంచి ఎవరు స్పందించకపోవడంతో తానే సొంత డబ్బులతో బోరు ఏర్పాటు చేయడంతో పాటు మరమ్మతులు చేయించానని తెలిపాడు.

## కాగ్నిజెంట్ సంస్థ.. హైదరాబాద్, చెన్నై నగరాల్లో

# ఆస్తులు అమ్ముకోనుందా..?

హైదరాబాద్: టాప్ టెక్ కంపెనీల్లో ఒకటైన కాగ్నిజెంట్ అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నది. సాధారణంగా కాస్ట్ కటింగ్ పేరిట టెక్ కంపెనీలు ఉద్యోగాల్లో కోత విధిస్తూ ఖర్చును తగ్గించుకుంటాయి. అయితే, కాగ్నిజెంట్ మాత్రం ఉద్యోగాల్లో కోత విధించడంతోపాటు ఆస్తులను కూడా విక్రయించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సంస్థ హైదరాబాద్, చెన్నైలోని తన ఆస్తులను విక్రయించడానికి సిద్ధంగా ఉందని కొన్ని మీడియా కథనాల చెబుతున్నాయి. మీడియా కథనాల ప్రకారం.. రెండేళ్లలో రూ.3,300 కోట్లను ఆదా చేసే లక్ష్యంతో కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. హైదరాబాద్ గచ్చిబౌలిలోని 10 ఎకరాల క్యాంపస్‌ను, చెన్నై సిరుసేరిలోని 14 ఎకరాల క్యాంపస్‌ను విక్రయించాలని కాగ్నిజెంట్ యోచిస్తున్నట్లు సమాచారం. రీస్ట్రక్చరింగ్‌లో భాగంగా కాగ్నిజెంట్ తన వర్క్‌స్పేస్‌ను తగ్గించుకుని, వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేయడానికి హైబ్రిడ్ వర్క్ కల్చర్‌ను ఎంచుకుంది. టెక్ కంపెనీలు మారుతున్న వర్క్‌కల్చర్‌కు అనుగుణంగా హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను




అనుసరిస్తున్నాయి. వివిధ నగరాల్లోని కార్యకలాపాలను ఏకీకృతం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగానే కాగ్నిజెంట్ ఈ చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. అయితే కాగ్నిజెంట్ మాత్రం ఈ వార్తలపై ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

## ఇన్ఫోసిస్ కీలక నిర్ణయం.. ఉద్యోగులు వారంలో

# 3 రోజులు ఆఫీసుకు రావాల్సిందే




దేశంలోనే రెండో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానానికి స్వస్తి పలకాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఉద్యోగులు ఇకపై వారంలో మూడు రోజులు ఆఫీసుకు రావాలని ఆదేశించింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఈ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇప్పటికే సంబంధిత విషయంపై ఉద్యోగులకు అంతర్గత ఈ-మెయిల్ ద్వారా తెలియజేసింది. 'దయచేసి వారంలో కనీసం 3 రోజులైనా ఆఫీసులకు రండి. అతి త్వరలోనే ఇది తప్పనిసరి కానుంది' అని ఉద్యోగులకు ఇచ్చిన సందేశంలో ఇన్ఫీ పేర్కొంది. కాగా, కరోనా మహమ్మారి కారణంగా 2020 ఏడాది పలు ఐటీ సంస్థలు తమ ఉద్యోగులకు ఇంటి నుంచి పనిచేసే వెసులుబాటు కల్పించిన విషయం తెలిసిందే. మహమ్మారి వ్యాప్తి పూర్తిగా అదుపులోకి రావడంతో కొన్ని సంస్థలు హైబ్రిడ్ పద్ధతిని అవలంభిస్తున్నాయి. వారానికి కనీసం రెండు, మూడు రోజులైనా కార్యాలయాలకు వచ్చి పనిచేయాల్సిందేనని స్పష్టం చేస్తున్నాయి. టీసీఎస్, విప్రో వంటి టాప్ సంస్థలు ఇప్పటికే ఉద్యోగుల్ని ఆఫీసుకు వచ్చి పనిచేయాలని సూచించాయి. ఇన్ఫోసిస్ కూడా ఇటీవలే తమ ఉద్యోగులకు ఇలాంటి సూచనే చేసింది. మిడ్ లెవల్ మేనేజర్లు, ప్రాజెక్ట్ హెడ్‌లు, ఎంట్రీ లెవల్ ఉద్యోగులు నెలలో 10 రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు రావాలని స్పష్టం చేసింది. 'రిటర్న్ టు ఆఫీస్ విధానం, హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను బలోపేతం చేసే దిశగా.. ఉద్యోగుల్ని నెలలో కనీసం 10 రోజులు ఆఫీసుకు వచ్చి పనిచేయాల్సిందిగా కోరుతున్నాం. 2023, నవంబర్ 20 నుంచి ఇది అమల్లోకి వస్తుంది' అని ఇన్ఫీ వైస్‌ప్రెసిడెంట్స్ నుంచి ఉద్యోగులకు మెయిల్ ద్వారా సమాచారం అందింది. ఇప్పుడు మాత్రం వారానికి మూడు రోజులు తప్పనిసరిగా ఆఫీసుకు రావాల్సిందే నని పేర్కొంది.

## 75 శాతం ఆన్‌లైన్

# లావాదేవీలు క్రెడిట్ కార్డుల ద్వారానే

దేశంలో ఆన్‌లైన్ లావాదేవీలు పెరుగుతున్నాయి. కార్డుల ద్వారా జరుగుతున్న చెల్లింపులు పెరుగుతున్నాయి. సాధారణంగా షాపుల్లో చేస్తున్న కొనుగోళ్లలో కూడా ఆన్‌లైన్ చెల్లింపులు భారీగానే ఉంటున్నాయి. 75 శాతం ఆన్‌లైన్ లావాదేవీల్లో క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. దీనిపై ఇటీవల కోటక్ ఇనిస్టిట్యూషనల్ ఈక్విటీస్ ఒక నివేదికను వెలువరించింది. దీని ప్రకారం దేశంలో ఆన్‌లైన్ ద్వారా జరిగే కొనుగోళ్లలో మూడింట రెండు వంతులు క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లిస్తున్నారు. డెబిట్ కార్డుల ద్వారా జరిపే చెల్లింపులు మూడింట ఒక వంతుగా ఉంటున్నాయి. ఆఫ్‌లైన్‌లో జరుగుతున్న చెల్లింపుల్లో 50 శాతం క్రెడిట్ కార్డుల ద్వారానే జరుగుతున్నాయి. చెల్లింపుల్లోయూపీఐ కింగ్‌గా ఉన్నప్పటికీ, ఆన్‌లైన్ చెల్లింపుల్లో మాత్రం క్రెడిట్ కార్డుల వాటా ఎక్కువగా ఉంది. దేశంలో పశ్చిమ ప్రాంతం, దక్షిణ భారత్‌లో క్రెడిట్ కార్డుల ఆధిపత్యం ఎక్కువగా ఉంది. 2019-20నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో 75 నుంచి 80 శాతం క్రెడిట్ కార్డులు ఈ రెండు ప్రాంతాల్లోనే జారీ అయ్యాయి. ఎస్‌బీఐ కాకుండా మిగిలిన బ్యాంక్‌లు జారీ చేస్తున్న క్రెడిట్ కార్డులు సంవత్సరానికి 18 శాతంగా ఉన్నాయి. కార్డుల జారీ, వాటి ద్వారా జరుగుతున్న వ్యయంలో వృద్ధి 20-25 శాతం ఆరోగ్యకరంగానే ఉందని ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. బ్యాంక్‌లు తమ కస్టమర్లకు అధిక పరిమితి ఉన్న కార్డులను జారీ చేస్తున్నాయి. దీని వల్ల ఆయా కస్టమర్లు ఈ కార్డుల ద్వారా చేస్తున్న వ్యయాలు పెరుగుతున్నాయి. చెల్లింపులు కూడా అదే రీతిలో ఉంటున్నాయి. 25 వేల కంటే తక్కువ పరిమితితో జారీ చేస్తున్న క్రెడిట్ కార్డుల ద్వారా జరుగుతున్న వ్యయాలు 3 శాతంగా ఉంటున్నాయి. మొత్తం క్రెడిట్ కార్డుల్లో 25 వేల నుంచి 2 లక్షల రూపాయల పరిమితి వరకు ఉన్నవి 60 శాతంగా ఉన్నాయి. కోవిడ్




తరువాత ఎక్కువ పరిమితి ఉన్న క్రెడిట్ కార్డుల జారీ పెరిగింది. అదే సమయంలో తక్కువ పరిమితి ఉన్న కార్డుల జారీ తగ్గింది. ఖర్చు చేయడంలోనూ ఇదే తరహా ధోరణి కనిపిస్తుంది. మొత్తంగా చూస్తే కార్డుల వృద్ధి విషయంలో కొంతమేర నెమ్మదించాయి. 35-40 శాతం వృద్ధి బహుళ నిలకడలేనిదని అంగీకరిస్తున్నామని, తక్కువ పరిమితి ఉన్న క్రెడిట్ కార్డుల వృద్ధి క్షీణిస్తుందని కోటక్ ఇనిస్టిట్యూషన్ ఈక్విటీస్ సీఎఫ్‌ఏ ఎంబీ మహేష్ అభిప్రాయపడ్డారు. ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డుల వినియోగం పెరగడానికి ఈయా కార్డులు ఇస్తున్న ఆఫర్లు, ట్రావెల్ మైల్స్, క్యాష్ బ్యాక్, రివార్డ్స్, అంగీకార స్థాయి అధికంగా ఉండటం, విదేశీ మారక ద్రవ్యం రేట్లు, ఎక్కువ వ్యయ పరిమితి వంటి అంశాలు దోహదం చేస్తున్నాయని వీసా ట్రావెల్ ఇంటర్నేషనల్ స్టడీ నివేదిక 2023 పేర్కొంది. 99 శాతం మంది ఇండియన్ ట్రావెలర్స్ క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులు చేసేందుకు మొగ్గు చూపుతున్నారని ఈ నివేదిక తెలిపింది. కార్డులు క్రాస్ బోర్డర్ చెల్లింపులను తేలిక చేయడం వల్లే వీటి వినియోగం గణనీయంగా పెరుగుతున్నాయి.

# అమ్మకాల్లో స్కార్పియో జోరు.. 89% పెరిగిన సేల్స్..



భారత కార్ల మార్కెట్‌లో మధ్య భారీ పోటీ నడుస్తోంది. కొన్ని నెలలుగా టాటా, మహీంద్రా వాహనాల విక్రయాలు భారీగా పెరిగాయి. కాగా, మహీంద్రా కంపెనీ నుంచి స్కార్పియో అమ్మకాలు బాగా పెరిగాయి. గత నెల (నవంబర్) మహీంద్రా స్కార్పియో 12,185 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. ఇదే కాలంలో హ్యుందాయ్ క్రెటా 11,814 యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. క్రెటాపై స్కార్పియో ఆధిక్యం స్వల్పంగానే ఉంది, అయితే సేల్స్ గణాంకాలలో స్కార్పియో క్రెటాను ఓడించడం ఇదే మొదటిసారి. గతేడాది 2022 నవంబర్ లో స్కార్పియో విక్రయాలు 6,455 యూనిట్లు మాత్రమే. ఈ క్రమంలో ఈ %ూఖఎ% అమ్మకాలు నవంబర్ 2023లో 89% పెరిగాయి. స్కార్పియో గురించి మాట్లాడితే, కంపెనీ స్కార్పియో క్లాసిక్, స్కార్పియో-ఎన్‌లను ఈ రేంజ్‌లో విక్రయిస్తోంది. మహీంద్రా తాజాగా తన వాహనాల బుకింగ్ డేటాను విడుదల చేసింది. కంపెనీ ఓపెన్ బుకింగ్ 2.86 లక్షల యూనిట్ల వాహనాలకు ఉంది, వీటిలో అత్యధిక సంఖ్యలో మహీంద్రా స్కార్పియో %ూఖఎ% ఉంది. మహీంద్రా స్కార్పియోకే కాకుండా బొలెరో ఎస్‌యూవీకి కూడా భారీ డిమాండ్ ఉంది. బొలెరో గురించి మాట్లాడితే, ఈ చౌకైన 7-సీటర్ కారు ఆల్టో కంటే ఎక్కువగా అమ్ముడవుతోంది.

గత నెలలో బొలెరో అమ్మకాలు 17% పెరిగాయి. అదే సమయంలో, దాని మొత్తం అమ్మకాలు 9,333 యూనిట్లుగా నమోదయ్యాయి. బొలెరో విక్రయాల పరంగా మారుతి యొక్క హైబ్రిడ్ %ూఖఎ% గ్రాండ్ విటారాను దాటింది. గ్రాండ్ విటారా 7,937 యూనిట్లు సేల్ అయ్యాయి. కంపెనీ ప్రకారం, స్కార్పియో సగటు అమ్మకాలు 17,000 యూనిట్లు, బొలెరో 9,000 యూనిట్లు. నవంబర్ 2023లో మహీంద్రా నెలకు సగటున 51,000 యూనిట్ల బుకింగ్‌ను పొందింది. మహీంద్రా గత ఏడాది 1 లక్ష యూనిట్ల బొలెరోను అమ్మింది. కంపెనీకి చెందిన బెస్ట్ సెల్లింగ్ కారు ఇది, నగరాలతో పాటు గ్రామాల్లోని కొనుగోలుదారులకు కూడా ఇది చాలా ఇష్టం. బొలెరో మొదటి తరం 2000లో ప్రారంభమైంది. ఇప్పటివరకు 14 లక్షలకు పైగా యూనిట్లు సేల్ అయ్యాయి.

# కుందేళ్ల పెంపకంతో అదిరిపోయే లాభాలు..

ప్రస్తుత రోజుల్లో యువత ఉద్యోగం కంటే వ్యాపారమే మేలని భావిస్తున్నారు. ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో మంచి లాభాలు వచ్చే వ్యాపారాల కోసం అన్వేషిస్తూ ఉన్నారు. ముఖ్యంగా భారతదేశం వ్యవసాయ సంబంధిత దేశంతో పాటు అధిక జనాభా ఉన్న దేశం కావడంతో కొంత మంది వ్యవసాయ సంబంధిత వ్యాపారాలను ఎంచుకుంటున్నారు. అయితే ఇటీవల కాలంలో కుందేళ్ల పెంపకం అనేది బాగా ప్రాచుర్యం పొందింది. కుందేళ్లు ఇతర వ్యవసాయ జంతువులతో చాలా పోలికలను పంచుకోవు. కుందేళ్లను పెంపకంలో రైతులు చాలా శ్రద్ధ అవసరం. గృహనిర్మాణం, దాణా, సంతానోత్పత్తి, పెంపకం చేసిన కుందేళ్ళను విక్రయించడం మధ్య పొరపాట్లు చేసేందుకు చాలా అవకాశం ఉంది. అనుభవజ్ఞులైన కుందేలు రైతులు, సంరక్షకులు కుందేలు పెంపకానికి సంబంధించి వివరాలను తెలుసుకుందాం. కుందేళ్ల రైతులు ఎక్కువగా కుందేళ్లను మాంసం రూపంలో అమ్మకాల కోసం పెంచుతూ ఉంటారు. అయితే కుందేళ్ల పెంపకంలో పంజర నిర్మాణం అనేది చాలా కీలకం. ముఖ్యంగా కొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించేవారు అనుభవజ్ఞులైన కుందేలు రైతుల నుంచి వివరాలను తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రైతులు కుందేళ్ల స్వభావాన్ని, ప్రవర్తనను అర్థం చేసుకోవడం మంచిది. తుది ఉత్పత్తిని నిర్ధారించడానికి వాటిని ఏయే రకాలు మాంసం రూపంలో అమ్మకాలకు అనువైనవో తెలుసుకోవాలి. ప్రతి కుందేలు రైతు మీ కుందేళ్లను ఆరుబయట పెంచకూడదని సూచిస్తారు. బయట ఉంచినప్పుడు కుందేళ్లు తరచుగా, చాలా సులభంగా తప్పించుకుంటాయి. అదనంగా అవి కుక్కలు, పాములు, ఎలుకలు బారిన పడి గాయాల పాలవుతాయి. ఆరుబయట పురుగులు, ఈగలు వంటి వాటి ద్వారా తెగుళ్ల బారిన పడే అవకాశం ఉంది. పంజరాన్ని ఏర్పాటు చేస్తున్నప్పుడు మీ ప్రాంతంలోని స్వభావాలను అర్థం చేసుకోవాలి. మీరు ఓపెన్ టాప్‌తో బార్న్‌ని నిర్మించాలని ప్లాన్ చేస్తే మీరు ఎర పక్షులను పరిగణనలోకి తీసుకోవాలి. కుందేళ్ల నుంచి పిల్లులను దూరంగా ఉంచడానికి ఓపెన్ టాప్, ముళ్ల తీగలతో కూడిన బార్న్ కూడా సరిపోదు మొదటిసారిగా కుందేలు పెంపకందారులు ఎక్కువ బోనులను కొనుగోలు చేయకపోవడం, పంజరానికి



సంబంధించిన సరైన పరిమాణాన్ని ఎంచుకోరు. కుందేళ్లకు బోనులో నడవడానికి తగినంత స్థలం ఉందని నిర్ధారించుకోవాలి. ఒకే సమయంలో అనేక కుందేళ్ళను ఉంచడానికి మీకు తగినంత స్థలం అవసరమని గుర్తుంచుకోండి. కుందేళ్ళ అధిక బరువు ఉన్నప్పుడు వాటి పునరుత్పత్తి ఆరోగ్యం గణనీయంగా తగ్గుతుంది. అధిక బరువు ఉన్న కుందేళ్ళ పునరుత్పత్తి అవయవాల చుట్టూ కొవ్వు ఏర్పడటం ప్రారంభమవుతుంది. ఆడ కుందేలులో, ఫెలోపియన్ ట్యూబ్‌ల చుట్టూ ఉన్న కొవ్వు గుడ్డు గర్భాశయానికి వెళ్లకుండా నిరోధిస్తుంది మరియు దీని ఫలితంగా చిన్న లిట్టర్‌లు ఏర్పడతాయి.

ఇది ప్రసవాన్ని కూడా కష్టతరం చేస్తుంది ఎందుకంటే జనన కాలువ చుట్టూ కొవ్వు ఉంటుంది. కిట్‌లు పెద్ద పరిమాణంలో ఉంటాయి. ఇది కిట్లు, ఆడ కుందేలు మరణానికి దారి తీస్తుంది.

మొదటిసారి కుందేలు పెంపకందారులు తమ కుందేళ్ళకు సరైన పోషకాహారాన్ని పొందేందుకు కఠినమైన దాణా నియమావళిని ఉంచేలా చూసుకోవాలి. అతిగా తినడం కాకుండా కుందేళ్లకు సంబంధించిన సున్నితమైన జీర్ణక్రియ వారి ఆహారాన్ని అకస్మాత్తుగా మార్చినప్పుడు త్వరగా కలత చెందుతుంది. వారి ఆహారాన్ని గుళికలకు మార్చే ముందు, కూరగాయలు, ట్రీట్‌లను పరిచయం చేసే ముందు మీరు మీ వెట్‌తో మాట్లాడటం ముఖ్యం.

## స్టన్నింగ్ ఫీచర్స్‌తో వివో

# సరికొత్త స్మార్ట్‌ఫోన్.. ధర ఎంతంటే..

చైనా స్మార్ట్ ఫోన్ దిగ్గజ సంస్థ వివో తాజాగా గ్లోబల్ మార్కెట్లోకి కొత్త ఫోన్‌ను లాంచ్ చేసేందుకు సిద్ధమైంది. వివో ఎక్స్ సిరీస్‌లో భాగంగా డిసెంబర్ 14వ తేదీన గ్లోబల్ మార్కెట్లోకి తీసుకురానున్న ఈ ఫోన్‌ను త్వరలోనే భారత మార్కెట్‌లోకి లాంచ్ చేయనున్నారు. వివో ఎక్స్ 100 సిరీస్‌లో భాగంగా వివో ఎక్స్ 100, వివో ఎక్స్ 100 ప్రో పేర్లతో రెండు ఫోన్‌లను తీసుకొస్తున్నారు. ఈ స్మార్ట్ ఫోన్ ఫీచర్ల విషయానికొస్తే ఇందులో మీడియాటెక్ డైమెన్సిటీ 9300 ఎస్వోసీ చిప్ సెట్ ప్రాసెసర్‌ను అందించారు. ఇక ఈ స్మార్ట్ ఫోన్‌లో 120 వాట్స్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేసే బ్యాటరీని అందించారు. ఆండ్రాయిడ్ 14 ఆపరేటింగ్ సిస్టమ్‌తో ఈ ఫోన్ పని చేస్తుంది. చెన్ యీ బ్లాక్, స్టార్ ట్రయల్ బ్లూ, సన్ సెట్ ఆరేంజ్, వైట్ మూన్ లైట్ కలర్స్‌లో ఈ ఫోన్ అందుబాటులోకి రానుంది. స్క్రీన్ విషయానికొస్తే ఇందులో 6.78 ఇంచెస్‌తో కూడిన అమోఎల్ఈడీ డిస్‌ప్లేను అందించారు. 8టీ ఎల్టీపో కర్వ్‌డ్ డిస్‌ప్లే ఈ స్క్రీన్ సొంతం. 120 హెర్ట్జ్ రీఫ్రెష్



రేట్‌తోఈ స్క్రీన్‌ను తీసుకొచ్చారు. వివోఎక్స్ 100సిరీస్ ఫోన్‌లో ట్రిపుల్ కెమెరాసెటప్‌తో కూడిన రెయిర్ కెమెరాను అందించారు. 64 మెగాపిక్సెల్ జీస్ పెరిస్కోప్ టెలిఫొటో కెమెరాను ఇవ్వనున్నారు. ఈ రెండు ఫోన్స్‌లోనూ 50 మెగపిక్సెల్ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరాను అందించారు. ధర విషయానికొస్తే వివో ఎక్స్ 100 రూ. 45,000 కాగా వివో ఎక్స్ 100 ప్రో ధర రూ. 57,000గా ఉండొచ్చని అంచనా.

## కియా అద్భుత సృష్టి.. కాంపాక్ట్

# ఎస్‌యూవీ విభాగంలో కియా సోనెట్



భారతదేశపు అగ్రశ్రేణి గ్రోత్ అడ్వైజరీ కంపెనీ అయిన ఫ్రాస్ట్ అండ్ సులివన్, తన యాజమాన్య మొత్తం వ్యయ బెంచ్మార్క్ విశ్లేషణను విడుదల చేసింది. కాంపాక్ట్ ఎస్ యూవీ విభాగంలో సోనెట్ అత్యంత తక్కువ నిర్వహణ ధరను కలిగి ఉందని ఈ విశ్లేషణ వెల్లడించింది. డీజిల్ మోడల్ నిర్వహణ ఖర్చు 14 శాతం తక్కువగా ఉండగా, సోనెట్ పెట్రోల్ మోడల్ ఈ విభాగం సగటు కంటే 16 శాతం తక్కువ నిర్వహణ ఖర్చుతో దీన్ని మరింత ముందుకు తీసుకువెళుతుంది. సోనెట్ డీజిల్ మోడల్ డబ్బుకు తగిన పూర్తి విలువ ప్యాకేజీతో విభాగంలో అగ్రస్థానంలో ఉందని విశ్లేషణ వెల్లడించింది. డీజిల్ మోడల్ యాజమాన్యం మొత్తం ఖర్చు సెగ్మెంట్ సగటు కంటే 10 శాతం తక్కువగా ఉంది. ఇది దీన్ని ఈ విభాగంలో ఉత్తమ మైనదిగా చేస్తుంది, సెగ్మెంట్ సగటు కంటే 4 శాతం తక్కువ టిసిఓతో పెట్రోల్ వేరియంట్ రెండవ ఉత్తమమైనదిగా నిలిచింది. ఈ విభాగంలో ఉత్తమమైన దానికి దగ్గరగా ఉంటోంది. ఇంకా, రెండు మోడళ్ల రెసిడ్యుయల్ విలువ సెగ్మెంట్ సగటు కంటే 3 శాతం ఎక్కువగా ఉందని విశ్లేషణ సూచించింది. సోనెట్‌కు వ్యతిరేకంగా 5 పెట్రోలు, 3 డీజిల్ పోటీ నమూనాలను యాజమాన్యం మొత్తం వ్యయాన్ని మూల్యాంకనం చేసే సమగ్ర విశ్లేషణను ఇది కలిగి ఉంటుంది, ఇందులో ప్రాథమిక సముపార్జన ఖర్చు, రెసిడ్యుయల్ విలువ, నిర్వహణ ఖర్చు, ఆర్థిక, బీమా ఖర్చులు, ఇంధన ఖర్చులు ఉంటాయి. ఇంకా, ఫ్రాస్ట్ ,సులివన్ ప్రతినిధి ఇలా వ్యాఖ్యానించారు, కాంపాక్ట్ ఎస్ యూవీ విభాగం యాజమాన్య ధోరణుల మొత్తం వ్యయాన్ని మేం విశ్లేషించాం. కియా సోనెట్ ఈ విభాగంలో అతి తక్కువ నిర్వహణ ఖర్చుతో డబ్బు కోసం అత్యంత విలువైన ప్రతిపాదనగా నిలిచింది. ఇది సవాలుతో కూడుకున్న విజయమని అన్నారు. కియా ఇండియా నేషనల్ హెడ్ సేల్స్, మార్కెటింగ్ మిస్టర్ హర్దీప్ సింగ్ బ్రార్ ఇలా వ్యాఖ్యానించారు. ఈ పరివర్తన అసాధారణమైన నాణ్యత, ఫీచర్లను అందించడమే కాకుండా మా కస్టమర్ల వ్యయ, ప్రభావ అదనపు ప్రయోజనంతో అసమానమైన యాజమాన్య అనుభవాన్ని పొందేలా చేయడంలో మా నిబద్ధతను చాటి చెబుతుంది.

## ఇన్‌స్టాగ్రామ్‌లో మరో కొత్త

# ప్రైవసీ ఫీచర్.. డేటా మరింత సేఫ్

ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారుల ప్రైవసీ కోసం మెటా యాక్టివిటీ ఆఫ్ ఫీచర్‌ను ప్రారంభించింది. మెటా 2021లో ఒక ప్రైవసీ పాలసీని ప్రవేశపెట్టింది. యూజర్స్ వాట్సాప్ డేటాను ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తమ భాగస్వామి కంపెనీలతో పంచుకోవచ్చు. ఈ డేటా వినియోగదారులకు పర్సనలైజ్డ్ యాడ్స్‌ను చూపడానికి ఉపయోగించబడుతుంది. కాగా, ఇప్పుడు వచ్చిన కొత్త అప్డేట్ తో ఈ మెటా యాక్టివిటీపై వినియోగదారులకు నియంత్రణను ఇచ్చింది కంపెనీ. అంటే వినియోగదారులు తమ డేటాను మెటా యాక్సెస్ చేయకూడదు అనుకుంటే వారు డేటాను తొలగించవచ్చు. అలాగే వారి ప్రత్యేక కార్యకలాపాలను కూడా డిస్‌కనెక్ట్ చేయవచ్చు. ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు తమ వ్యక్తిగత సమాచారాన్ని ఏదైనా ఇతర వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా సేకరించే ప్రక్రియను బ్లాక్ చేయవచ్చు.




వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ప్రకటనలు, సమాచారాన్ని అందించడానికి కంపెనీలు ఈ సమాచారాన్ని ఉపయోగిస్తాయి.